తీరిన రోడ్డు కష్టాలు

- బాల్కొండ మండలంలో రహదారులకు మరమ్మతులు పూర్తి
- ఎట్టకేలకు పనులు పూర్తికావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



కిసాన్‌నగర్ నుంచి నాగాపూర్ వరకు గల రోడ్డుపై తారు వేస్తున్న కార్మికులు

బాల్కొండ: మండల పరిధిలోని పలు గ్రామాలకు సంబంధించిన రోడ్లకు మరమ్మతులు పూర్తికావస్తున్నాయి. గత కొన్ని నెలలుగా అర్ధంతరంగా నిలిచిన పనులు ప్రస్తుతం పూర్తికానుండటంతో రోడ్డు కష్టాలు తీరనున్నాయని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికలకు ముందు నిధులు మంజూరు..

బాల్కొండ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి గత ప్రభుత్వంలో రోడ్డు భవనాల శాఖ మంత్రిగా ఉండటంతో నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేశారు.బాల్కొండ మండల పరిధిలో కిసాన్‌నగర్ నుంచి నాగాపూర్ వరకు రోడ్డు విస్తరణ కోసం గత ప్రభుత్వ హయాంలో రూ.2.4 కోట్ల నిధులను మంజూరు చేసింది. వన్నెల్(బి) నుంచి వేంపల్లి రోడ్డు వరకు రూ.కోటి నిధులు, మండల కేంద్రంలో డబుల్ బెడ్‌రూం నుంచి వన్నెల్ (బి) రోడ్డు వరకు రూ. 50లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. గతేడాది అక్టోబర్‌లో ఎన్నికలకు ముందు అప్పటి మంత్రి ప్రశాంత్‌రెడ్డి నిధులను మంజూరు చేయిస్తూ, పనులకు శంకుస్థాపన చేశారు. పనులను సైతం వెంటనే ప్రాంభించారు. కానీ మధ్యలో ప్రభుత్వం మారడంతో పనులు అర్ధంతరంగా నిలిచి పోయాయి. దీంతో ప్రయాణికులు అసంపూర్తి పనులతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం ఎట్టకేలకు పనులు పూర్తవడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మిగిలిన రోడ్లు ఇవి..

బాల్కొండ మండల కేంద్రం నుంచి కిసాన్‌నగర్ వరకు రోడ్డు విస్తర్ణ పనులు, ముప్కాల్ మండల కేంద్రం నుంచి మెండోరా మండల కేంద్రం వరకు, మెండోరాలో రోడ్డు వెడల్పు పనులు, ముప్కాల్ మండలం జాతీయ రహదారి44 నల్లూర్ నుంచి పెద్దవాగు వరకు, రెంజర్లలో గనిగుట్ట వరకు రోడ్డు పనులు ముందుకు సాగడం లేదు. ఈ పనులను కూడ ప్రభుత్వం స్పందించి వెంటనే ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

క్లుప్తంగా

నిధులు మంజూరు చేయిస్తా



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్‌లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హామీ ఇచ్చారు. అంకాపూర్‌లో మంగళవారం ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డిని బీజేపీ సీనియర్ నాయకుడు కోటపాటి నర్సింహనాయుడు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సురేష్ రుక్మాజి, మాజీ ఎంపీటీసీ బాల్ నర్సయ్య కలిశారు. గ్రామంలోని పాఠశాలల సమస్యలను ఎమ్మెల్యేకు వారు వివరించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు.

పద్మశాలీల అభివృద్ధికి కృషి

నందిపేట్(ఆర్మూర్): పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తానని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి అన్నారు. నందిపేట పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీ సభ్యులను మంగళవారం ఆయన సన్మానించారు. సంఘం మండప నిర్మాణానికి రూ.25లక్షలు మంజూరు చేసినందుకు వినయ్‌రెడ్డికి సంఘ సభ్యులు ధన్యవాదాలు తెలుపారు. మంద మహిపాల్, చందన్ గంగాధర్, చిలివేరి రాజేశ్వర్, సభ్యులు త్రివేద్, రాపెల్లి రమేష్, మాడ కష్ణ, బైండ్ల నారాయణ, మామ్ముళ్ల సాగర్, చందన్ శాంతా తదితరులు పాల్గొన్నారు.

నిత్యం యోగా చేయాలి



మాక్లూర్: నిత్యజీవితంలో యోగా చేయటం అలవర్చుకోవాలని ఆయుర్వేద వైద్యుడు తిరుపతి సూచించారు. మండలంలోని దాస్‌నగర్ మహిళా గురుకుల కళాశాలలో మంగళవారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కొన్ని యోగాసనాలు చేసి చూపించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయుష్ ఆరోగ్య కరదీపిక పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ సరిత, జిల్లా అధికారి నారాయణ రావు, వందన, పురుషోత్తం పాల్గొన్నారు.

తాజా ఆహారం అందించాలి



ఆర్మూర్‌టౌన్: స్వీట్‌హోమ్, బేకరి దుకాణాలు పరిశుభ్రంగా ఉంచి నాణ్యమైన తాజా ఆహారాన్ని అందించాలని సానిటరి ఎస్సై గజానంద్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోగల పలు స్వీట్‌హోమ్, బేకరి దుకాణాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వ్యాపారులు సింగల్ యూజ్ ప్లాస్టిక్ బదులు జనపనార బ్యాగులు వినియోగించాలని కోరారు. నిబంధనలు పాటించని పలు దుకాణాల యజమానులకు జరిమాన విధించారు. అధికారులు పూర్ణమౌళి, సంతోష్, రాము, నరేష్, నర్సయ్య, అక్షయ్, అర్జున్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నందిపేట్ (ఆర్మూర్): కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు కోరారు. ఈమేరకు వారు మంగళవారం నందిపేట మండల డిప్యూటీ తహసీల్దార్ వసంతరావుకు వినతిపత్రం అందజేశారు. వరి, సోయా కొనుగోలు కేంద్రాలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలన్నారు. షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీని ఏకకాలంలో చేయాలన్నారు. అన్ని పంటలకు క్వింటాలకు రూ.500 బోనస్‌తో పాటు ఖరీఫ్, రబీలకు ఏకరాకు రూ.15000 రైతు భరోసా అందించాలన్నారు. నాయకులు కే గంగాధర్, అనంతరావు, రాజలింగం, గంగాధర్, భూమన్న, వంజరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం సందర్శన



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని గ్రంథాలయాన్ని మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి సందర్శించారు. సిబ్బందితో పాటు విద్యార్థులతో మాట్లాడారు. గ్రంథాలయంలో కావాల్సిన వసతులను గురించి సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి, కౌన్సిలర్లు ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి



బోధన్‌లో బార్ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

బోధన్‌టౌన్(బోధన్): రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టాభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు. బోధన్‌లో మంగళవారం నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులతోపాటు బార్ అసోసియేషన్ ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో గెలిచిన వారు నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న వారికి మా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కుర్నాపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విండో చైర్మన్ మల్కారెడ్డి



పడగల్ గ్రామంలో..

ఎడపల్లి(బోధన్): ఎడపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలోని కుర్నాపల్లి, మంగళ్‌పాడ్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం సింగిల్ విండో అధ్యక్షుడు పోల మల్కారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యక్షుడు అనిల్‌రెడ్డి, రైతులు పరిగే సాయిలు, హనుమంత్‌రెడ్డి, పరిగె సుమన్, కిష్టారెడ్డి, సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

వేల్పూర్: మండలంలోని పడగల్ సొసైటీ వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఛైర్మన్ యాల్ల హన్మంత్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. వేల్పూర్ ఏఎంసీ డైరెక్టర్ బొంబాయి గంగాధర్, సొసైటి డైరెక్టర్లు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి క్రీడాపోటీలు



జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లిలో గల మహాత్మా జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలలో అండర్ 14, 19 జిల్లాస్థాయి క్రీడాపోటీలు మంగళవారం ముగిశాయి. ఈ పోటీల్లో నిజామాబాద్ అర్బన్ జట్టు ఓవరల్ ఛాంపియన్స్‌గా నిలిచింది. కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా డీసీవోలు శ్రీకర్, విమలాదేవి ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అనూష, ఉపాధ్యాయులు, పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీకి జిల్లా జట్టు ఖరారు



నిజామాబాద్‌నాగారం: రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీకి జిల్లా జట్టు ఖరారైనట్లు ఎస్జీఎస్ క్రీడల కార్యదర్శి నాగమణి తెలిపారు. ఎస్జీఎఫ్ అండర్-17 బాలబాలికల విభాగంలో రాష్ట్రస్థాయి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాస్కెట్‌బాల్ జట్టుకు ఎంపికలను మంగళవారం పాత కలెక్టరేట్ మైదానంలో నిర్వహించారు. ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. త్వరలో సంగారెడ్డిలో నిర్వహించే రాష్ట్రస్థాయి టోర్నీలో పాల్గొననున్నారు. పీడీ రమేశ్, పీ ఈటీలు, క్రీడాకారులుపాల్గొన్నారు. అలాగే అండర్-17 బాలికల రాష్ట్ర బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌కు అగుట్ల రమేశ్ అబ్జర్వర్‌గా వ్యవహరించనున్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి

వర్ని: మండల కేంద్రంలో మంగళవారం నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కులదైవం ధన్వంతరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజలు నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు రవి, ఉపాధ్యక్షుడు సాగర్, కార్యదర్శి కిషోర్, కోశాధికారి సాయిలు, రమేష్,నరేష్, అప్పారావు ఉన్నారు.

లయన్స్ కంటి వైద్య సేవలు అభినందనీయం



బోధన్‌లో ఐస్క్రీనింగ్ మొబైల్ వ్యాన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

బోధన్: లయన్స్ కంటి ఆస్పత్రి ద్వారా అందిస్తున్న కంటి వైద్య సేవలు అభినందనీయమని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి కొనియాడారు. పట్టణంలోని బోధన్ లయన్స్ కంటి ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఐ స్క్రీనింగ్ టెస్ట్ మొబైల్‌వ్యాన్‌ను మంగళవారం ఆయన క్లబ్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుమూల ప్రాంత పేదలకు సత్వరంగా కంటి వైద్య చికిత్సలు అందించేందుకు మొబైల్ వ్యాన్ తో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. నిజామాబాద్‌లో లయన్స్ కంటి ఆస్పత్రి భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించేందుకు కలెక్టర్‌తో మాట్లాడుతానని, ఏడాది లోపు పనులు పూర్తి చేయాలని క్లబ్ ప్రతినిధులతో అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను క్లబ్ ప్రతినిధులు సన్మానించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డి, ఆస్పత్రి వ్యవస్థాపకుడు బసవేశ్వర్‌రావు, లయన్స్ ప్రతినిధులు లక్ష్మి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రావు, ప్రతాప్‌గుప్తా, నాగేశ్వర్‌రావు, విజయ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

హామీలను విస్మరిస్తున్న ప్రభుత్వం



వర్ని: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని బీఆర్‌ఎస్ నాయకులు, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ ఆరోపించారు. మండల కేంద్రంలో రైతు భరోసాను ప్రభుత్వం ఎత్తివేయడంపై మంగళవారం వారు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీతో పాటు రైతు భరోసాను వెంటనే ఇవ్వాలన్నారు. ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. చందూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ



ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట రైతు వేదికలో మంగళవారం బోధన్ ప్రాజెక్టు పరిధి లోని అంగన్‌వాడీ టీచర్లకు, ఏఎన్‌ఎం, ఆశాలకు సూపర్‌వైజర్ సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగాంపై శిక్షణ ఇచ్చారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి రసూల్‌బీ, రెంజల్, ఎడపల్లి మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణుల్లో పోషకాహార లోపాన్ని పరిష్కరించడానికి సామాజిక, ప్రవర్తనలో మార్పు తీసుకరావాలన్నారు.

రైతుల ఆదాయం పెరిగే చర్యలు తీసుకోవాలి



వ్యవసాయ శాస్త్రవేత్తలకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

రుద్రూర్: వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సమన్వయంతో పని చేసి రైతుల ఆదాయం పెంపొందించే వ్యవసాయ పద్ధతులు తెలియచేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సూచించారు. అధిక దిగుబడులు సాధించే వంగడాలు రూపొందించి, వాటి విత్తనాలు రైతులకు అందజేయాలన్నారు. రుద్రూర్ చెరుకు, వరి పరిశోధన కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే సందర్శించారు. పరిశోధనలు చేసి ఈ ఏడాది విడుదలకు వ్యవసాయ క్షేత్రంలో సిద్ధంగా ఉన్న చెరుకు రకాలను పరిశీలించారు. చెరుకు రకాలు, దిగుబడి, పరిశోధనలో ఉన్న వంగడాల గుర్చి పరిశోధన కేంద్రం అధిపతి బాలాజీ నాయక్ ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. బోధన్‌లో షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం చేయడానికి చెరుకు విరివిగా పండించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకుగాను అధిక దిగుబడులు వచ్చే చెరుకు రకాలు రైతులకు పరిచయం చేయాలని సూచించారు. త్వరలో షుగర్ ఫ్యాక్టరీని పరిశీలించడానికి ఇంజనీర్‌లు వస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఇందూర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు



డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని నూత్‌పల్లి గ్రామానికి చెందిన పుట్ట సాయన్న ఆరు నెలల క్రితం సౌదీలో గుండెపోటుతో మరణించాడు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయగా మంగళవారం మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడిశరం భూమేశ్‌రెడ్డి అందజేశారు. అనంతరం పలువురికి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు మారంపల్లి లిఫ్ట్ చైర్మన్ భోజారెడ్డి, దేగాం గంగారెడ్డి, సుంకరి నాగరాజు, సంజీవ్, రఘు, తదితరులున్నారు.

సంగీత, నృత్య పోటీల్లో ప్రతిభ

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి భారతి నృత్యానికేతన్ విద్యార్థులు సుస్వర, నక్షత్ర, సంగీత, నృత్య పరీక్ష పోటీల్లో ప్రతి భ కనబరిచినట్లు నాట్య గురువు సరోజ మంగళవారం తెలిపారు. నిజామాబాద్ శ్రీ జ్ఞాన సరస్వతీ సంగీత నృత్య పాఠశాలలో ఇటీవల పరీక్ష పోటీలు నిర్వహించారు. భారతి నృత్యానికేతన్‌కు చెందిన సుస్వర కూచిపూడి విభాగంలో ప్రథమ స్థానంలో, నక్షత్ర ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరికి నిర్వాహకులు ప్రశంస పత్రాలను అందజేశారు.

పశువులకు టీకాలు

మాక్లూర్: మండలంలోని గుంజిలి గ్రామంలో మంగళవారం పశువైద్యాధికారులు కిరణ్ దేశ్‌పాండే, ఉమా షాహేరుల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పశువులకు గాలికుంటు టీకాలను వేశారు. సిబ్బంది లక్ష్మి, సుధీర్,లక్ష్మి రైతులు పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ అందజేత

మాక్లూర్: మండలంలోని మదనపల్లి ప్రభుత్వ పాఠశాలకు మంగళవారం రతన్ టాటా సంస్థకు చెందిన లింగన్న, ప్రసాద్‌రెడ్డి కలర్ టీవీని అందజేశారు. నిజామాబాద్ కు చెందిన సుఖీభవ ఆస్పత్రి డాక్టర్ భాస్కర్‌రెడ్డి, కమల్ రాజ్‌గౌడ్ విద్యార్థులకు ఐడీ కార్డులు, బెల్టులను అందజేశారు. ఉపాధ్యాయులు రూ.70,000 చందాలు జమ చేసి పాఠశాలకు సౌకర్యాలు కల్పించారు.

బీఎడ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ప్రభుత్వ నిబంధనలు పాటించని బీఎడ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సిద్ధల నాగరాజు మంగళవారం అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ వీసీ యాదగిరికి యూఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. అధికారులు స్పందించి నిబంధనలు పాటించని కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌కు చెందిన అమర్‌నాథ్‌గౌడ్‌కు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. నాయకులు చాట్ల నరేశ్, నగేష్, గంగాధర్, రాజాలింగం, అక్బర్ పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు..

వేల్పూర్: మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో ఎడ్ల దామోదర్ కుటుంబానికి బజాజ్ అలియాంజ్ జీవిత బీమా రూ.8,72,590 చెక్కును మంగళవారం సంస్థ రీజినల్ మేనేజరు అంజన్న అందజేశారు.అధికారులు సాయేందర్, నారాయణరెడ్డి, అడ్వైజర్లు తలారి శేఖర్, సొడ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సొడ రమేశ్ పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన మాదిగ సంఘాల నేతలు



ఆర్మూర్‌టౌన్: హైదారాబాద్‌లోని అసెంబ్లీ స్పీకర్ చాంబర్‌లో మంగళవారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను వివిధ మాదిగ సంఘాల రాష్ట్ర నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. నాయకులు కొక్కెర భూమన్న, సునీల్, రామకృష్ణ ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి రవి, రాజేందర్ పాల్గొన్నారు.

నియామకం

మోర్తాడ్: మోర్తాడ్, ఏర్గట్ల మండలాల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా అంగుళి మాలజీ, గొడ్కే రవీందర్ కట్కేలను ఎంపిక చేసినట్లు ఏవైఎస్ జిల్లా అధ్యక్షుడు ఇత్వార్‌పేట్ లింగన్న తెలిపారు. మోర్తాడ్‌లోని పూలే విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వారికి ఆయన నియామక పత్రాలను అందించారు. గంగారాం చిట్మల్, మామిడి రాజు, కవి రాజు, గౌతం మాలజీ, నల్ల రాజన్న మహారాజ్, జిన్న కాంతారావు, సుజన, కూన శ్యామ్ పాల్గొన్నారు.

వాహనాల వేలంపాట

ఆర్మూర్ టౌన్: పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో మంగళవారం ఆర్మూర్ రవాణా శాఖ ఆధ్వర్యంలో పలు వాహనాలకు జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వరరావు సమక్షంలో వేలంపాట నిర్వహించారు. ఈవేలంలో 71 వాహనాలకు వేలం నిర్వహించగా రవాణా శాఖకు రూ. 6,87,940 ఆదాయం వచ్చిందని జిల్లా అధికారి తెలిపారు. అధికారులు శ్రీనివాస్, వివేకానందరెడ్డి, రాహుల్, కిరణ్‌కుమార్, డిపో మేనేజర్ రవికుమార్, రమణ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

ఆర్మూర్‌టౌన్: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఆరెపల్లి సాయిలు అన్నారు. పట్టణంలో మంగళవారం వారు ఆటో జేఏసీపీ ధర్నా గోడపత్రులను ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ.. నవంబర్ 5న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో వెంకట్‌కు బంగారు పతకాలు



పెర్కిట్: వెయిట్ లిఫ్టింగ్‌లో బంగారు పతకాలు సాధించిన ఆర్మూర్ పట్టణానికి చెందిన జెస్సు వెంకట్‌ను ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి మంగళవారం ఘనంగా సన్మానించారు. పట్టణానికి వెంకట్ హైదరాబాద్‌లో ఇటీవల వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 120 కిలోల విభాగంలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రెండు బంగారు పతకాలు కైవసం చేసుకున్నాడు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట్‌ను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు జెస్సు అనిల్, పులి యుగందర్, దొండి ప్రకాశ్, బాశెట్టి రాజ్‌కుమార్, నరేశ్‌చారి, ఉదయ్ గౌడ్, దక్షిణమూర్తి, బట్టు రాము, జుగ్గె ప్రసాద్ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 -	నరుడు బ్రతుకు నటన-12.45,6.50 పొట్టెల్(తెలుగు)-3.40,9.45
స్క్రీన్-2 -	వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (తెలుగు-3డీ)-11.15,1.50,4.25, 7.00,9.35
స్క్రీన్-3 -	జనక అయితే గనక (తెలుగు)-1.00 లగ్గం(తెలుగు) - 4.00,10.20 వేట్టయన్ (తెలుగు)-6.50
స్క్రీన్-4 -	దేవర (పార్ట్-1) - 11.35 6.25 విశ్వం (తెలుగు)-3.10 జనక అయితే గనక(తెలుగు)-10.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లగ్గం(తెలుగు)-10.40,4.40 విశ్వం(తెలుగు)-1.30 7.30 వేట్టయన్(తెలుగు)-10.40
స్క్రీన్-2	వెనమ్-ది (తెలుగు-3డీ)-11.00, 1.45,7.35 వెనమ్-ది(ఇంగ్లీష్-3డీ)-4.35, 10.35
స్క్రీన్-3	వేట్టయన్ - 1.35 పొట్టెల్(తెలుగు)-4.40,10.40 దేవర-పార్ట్-1(తెలుగు)-7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (3డీ తెలుగు)-11.25,2.00 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (3డీ ఇంగ్లీష్)-4.35,7.10,9.45
స్క్రీన్-2	నరుడి బ్రతుకు నటన (తెలుగు)-1.05 దేవర(పార్ట్-1)- తెలుగు=4.00 జనక అయితే గనక(తెలుగు)-7.35 విశ్వం (తెలుగు)-10.35
స్క్రీన్-3	జనక అయితే గనక (తెలుగు) - 1.20 7.30 పొట్టేల్(తెలుగు)-4.20 10.25
స్క్రీన్-4	ఎంత పనిచేస్తావ్ చంటి -11.00 లగ్గం (తెలుగు)-1.55 7.50 సముద్రుడు (తెలుగు)-4.45 వేట్టయన్ (తెలుగు)-10.40
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	పొట్టెల్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	వెనమ్ (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,900	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	75,572		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800